క్లుప్తంగా

పెస్ట్ సర్వేతో ప్రయోజనాలు

మండవల్లి: పెస్ట్ సర్వే వల్ల పలు ప్రయోజనాలు చేకూరుతాయని డిజిటల్ సీఆర్పీ గౌతమ్ కుమార్ అన్నారు. అల్లినగరంలో డిజిటల్ సీఆర్పీ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధ వారం పెస్ట్ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా పురుగుల ఉధృతి, ఆర్థిక నష్ట పరిమి తిని అనుసరించి కషాయాలను వినియోగిం చాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవ సాయం ద్వారా సేద్యం చేస్తే ఖర్చు తగ్గి అధిక లాభాలు సాధించవచ్చని తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ముదినేపల్లిరూరల్: అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఓ వైద్య విద్యార్థిని బుధవారం ఆర్థిక సాయం అందించింది. ముదినేపల్లికి చెందిన ప్రముఖ వైద్యుడు అంబుల మనోజ్ కుమార్తె వైష్ణవి వైద్య విద్యను అభ్యసిస్తోంది. మండలంలోని కాకరవాడ గ్రామానికి చెందిన బొర్రా బాలాజీ అనారో గ్యంతో ఇటీవల మృతి చెందాడు. బాలాజీకి ఇద్దరు కుమార్తెలున్నారు. వీరికి ఎలాంటి ఆధారం లేకపోవడంతో ఇబ్బందులు పడుతు న్నారని సమాచారం తెలుసుకున్న వైష్ణవి, తండ్రి మనోజ్ ద్వారా బాలాజీ కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయంతోపాటు పాటు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసింది.

లింగాలలో పొలంబడి

మండవల్లి: మండలంలోని లింగాల గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.వెంకటమణి మినుము పైరులో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాగించటానికి రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఏఓ షేక్ జరీనా మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అగ్రి అడ్వయిజరీ కమిటీ చైర్‌పర్సన్ జంగం వరలక్ష్మి పాల్గొన్నారు.

నేడు గాంధీ సేవాశ్రమంలో రిపబ్లిక్‌డే వేడుకలు

మండవల్లి: రిపబ్లిక్‌డే పురస్కరించుకుని గురు వారం మండవల్లి శ్రీగాంధీసేవాశ్రమంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు జాతీయ జెం డా ఆవిష్కరిస్తారని ఆశ్రమ కార్యనిర్వాహణాధి కారి శింగనపల్లి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్య రక్షణ



మండవల్లి : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య రక్షణ సాధ్యమని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు, ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు అన్నారు. స్థానిక ఇండి యన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛత పక్వాడ వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాల న్నారు. బ్యాంక్ ఆవరణలో మొక్కలు నా టారు. ఏబీఎం పద్మకుమారి, ఐక్య వేదిక గౌరవ అధ్యక్షుడు కె సూర్యారావు, ఫీల్డ్ ఆఫీసర్ టి.రాజేష్, క్యాషియర్ ఎ.రవికుమార్, ధన లక్ష్మి, శ్యామల, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

కడుపునొప్పి తాళలేక యువకుడి ఆత్మహత్య

తోట్లవల్లూరు: కడుపునొప్పి తాళలేక యువ కుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండ లంలోని భద్రిరాజుపాలెంలో జరిగింది. పోలీ సుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన తుమ్మూరు ప్రసాదరెడ్డి(33) కడుపునొప్పి తాళ లేక ఈ నెల 22న పురుగుల మందు తాగాడు. అతడిని కుటుంబ సభ్యులు విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధ వారం మృతి చెందాడు. ప్రసాదరెడ్డి మరణ వాంగ్మూలం మేరకు సెక్షన్ 174 కింద అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.రమేష్ తెలిపారు.

గణతంత్ర దినోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు



కోనేరుసెంటర్: గణతంత్ర దినోత్సవాన్ని పుర స్కరించుకుని గురువారం జరగనున్న కార్యక్ర మాలకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయం త్రానికి మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వేడుకలను వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. షామియానాలు, కుర్చీలను వేయిం చారు. ఈ ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ అధికా రులు దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రౌండ్‌లో జరిగే కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పా ట్లను ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు అడి షనల్ ఎస్పీ ఎన్.వెంకట రామాంజనేయులు, ఏఆర్ ఏఎస్పీ ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ వెంకటే శ్వరరావు, బందరు ఆర్డీఓ ఐ.కిషోర్, బందరు తహసీల్దార్ డి.సునీల్‌బాబు తదితరులు పర్యవేక్షించారు.

ఓటు హక్కుతోనే దేశ భవిష్యత్

పామర్రు: దేశ భవిష్యత్‌ను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఓటు విలువను తెలుసుకుని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎల క్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, జిల్లా బీసీ వెల్ఫేర్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫీసర్ సీహెచ్ లక్ష్మీదుర్గ సూచిం చారు. అప్పుడే దేశం మరింత పురోభివృద్ధి సాధి స్తుందని అన్నారు. పామర్రులోని కంచర్ల రామా రావు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సం దర్భంగా లక్ష్మీదుర్గ మాట్లాడుతూ.. గతంలో జరిగిన ఎన్నికల్లో చాలా తక్కువ ఓటింగ్ శాతం నమోద యిందన్నారు. ఈవీఎంలు రావడంతోపాటు, ప్రతి ఒక్కరికీ ఓటు విలువ గురించి అవగాహన కలిగించ డంతో ప్రస్తుతం 80 శాతానికి పైగా ఓటింగ్ శాతం నమోదువుతోందని వివరించారు. రాజ్యాంగ ప్రజ లకు ఇచ్చిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. ఇతర ప్రాం తాల్లో ఉంటూ ఎన్నికల సమయంలో మాత్రమే గ్రామాలకు వచ్చి ఓట్లు వేసే వారి ఓట్లను, వారు ఎక్కడ ఉంటే అక్కడే ఓటు హక్కు వినియోగించుకు నేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆమె తిలకించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బీఎల్‌ఓగా ఉత్తమ సేవలను అందించిన పెదపారుపూడి మండలం బీఎల్‌ఓ వెంకట్, ఆరు గురు సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కేతావతు కస్తూరి, తహసీల్దార్ వి.వి.భరత్ రెడ్డి, ఎన్నికల డీటీ జగన్‌మోహన్‌రావు, ఎన్నికల అసిస్టెంట్ రాము, హైస్కూల్ హెచ్‌ఎం ఎస్.పద్మజ, విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు సంగం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్డీఓ పద్మావతి, తహసీల్దార్ ఆంజనేయులు

ప్రజాస్వామ్యంలో ఓటే ఒక ఆయుధం

గుడివాడటౌన్: ప్రజాస్వామ్యదేశంలో ఓటు హక్కు యోధుని చేతిలో ఖడ్గం వంటిదని ఆర్డీఓ పి.పద్మావతి అన్నారు. జాతీయ ఓటర్స్ డేను పురస్కరించుకుని స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుంచి మునిసిపల్ కార్యాలయం వరకు తహసీ ల్దార్ ఆంజనేయులుతో కలిసి బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పద్మా వతి మాట్లాడుతూ.. ఓటు ఔన్నత్యాన్ని ప్రజలకు వివరించేందుకు ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. ర్యాలీలో మునిసిపల్ పాఠశాలల విద్యార్థులు, రెవెన్యూ ఉద్యోగులు, మునిసిపల్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక ఏఎన్నార్ కళాశాలలో జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని పుర స్కరించుకుని ఓటు హక్కు వినియోగించుకుం టామని, ఓటు విలువను ప్రజలకు తెలియచే స్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. కళాశాల కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు, ప్రిన్సిపాల్ పి.జె.ఎస్.కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పవిత్రమైంది ఓటు హక్కు

గుడివాడరూరల్: ఓటు హక్కు ఎంతో పవిత్రమై నదని, ప్రతి ఒక్కరూ దానిని సద్వినియోగం చేసుకో వాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ సూచించారు. మండలంలోని మోటూరు గ్రామంలో ఓటర్స్ డే సందర్భంగా బుధవారం అవగాహన కార్యక్రమం, చైతన్య ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జాన్‌విక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని సూచించారు. ఎంపీడీఓ అనగాని వెంకటరమణ మాట్లాడుతూ.. రాజ్యాంగం 18 ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించిం దన్నారు. సర్పంచ్ కొరగంటి పద్మ, ఎంఈఓ బి. ఎస్.శేఖర్‌సింగ్, వైఎస్సార్ సీపీ నాయకుడు గొర్రె పాండురంగారావు, చిన్ని సత్యదుర్గాప్రసాద్, కొర గంటి పండు, ఇమ్మడి వీరనరసింహారావు, పీఏసీ ఎస్ అధ్యక్షుడు ఇమ్మడి అశోక్‌కుమార్, గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పంచాయతీ వద్ద సీనియర్ ఓటర్లను సత్కరించారు.

ఓటును అమ్ముకోవద్దు

పామర్రు(పమిడిముక్కల): ఓటును అమ్ముకుని ప్రజా స్వామ్యాన్ని కూలదోయవద్దని మండల వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ సూచించారు. పమిడి ముక్కల మండల హనుమంతపురంలో జిల్లా పరి షత్ హైస్కూల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు. సర్పంచ్ కలపాల రాంబాబు, వీఆర్‌ఓ శ్రీనివాసరావు, హెచ్‌ఎం శ్రీనివాస్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

నందివాడ మండలంలో..

నందివాడ మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినో త్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ర్యాలీ నిర్వ హించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎక్కువ సార్లు ఓటు వినియోగించుకున్న వృద్ధులను సత్క రించారు. ఎంపీపీ పెయ్యల ఆదాం, సర్పంచ్ సర్రెళ్ల రత్నకుమారి, తహసీల్దార్ రవికాంత్, మండల సచి వాలయ కన్వీనర్ దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, వైఎ స్సార్ సీపీ నాయకులు కందుల నాగరాజు, సర్రెళ్ల నాగేశ్వరరావు, జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం డేవిడ్ రత్నరాజు పాల్గొన్నారు.

సీనియర్ ఓటర్లకు సత్కారం

తోట్లవల్లూరు: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మం డల కేంద్రమైన తోట్లవల్లూరులో బుధవారం నిర్వ హించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీనియర్ ఓట ర్లను ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. పంచాయతీ కార్య దర్శి పుష్పనాథం, వీఆర్‌ఓ అసదుల్లా, ఎంఎస్‌కే జె.శివలీల తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

మండవల్లి: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎ.జనార్ద నరావు పేర్కొన్నారు. మండవల్లిలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం ర్యాలీ నిర్వ హించారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు, ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, ప్రొఫెసర్ సూదాబత్తుల విజయ్ కుమార్, హైస్కూల్ హెచ్‌ఎం జి.వెంకటేశ్వరరావు, వీఆర్వో కమల్‌హాసన్, నరేష్, భానుప్రసాద్, రేగేశ్వ రరావు, సూర్యకాంతారావు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం వంటిది

కైకలూరు: ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని తహసీల్దారు బి.మురళీకృష్ణ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో కలసి బుధ వారం కైకలూరులో ర్యాలీ నిర్వహించారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. 'ఓటరుగా గర్విస్తున్నాను, ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నాను' అనే నినాదంతో ఓటర్లలో అవగా హన కలిగిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు సీనియర్ సిటిజన్లను సన్మానించారు. అనంతరం జాతీయ నిర్వహించిన వక్తృత్వ పోటీలో దుర్గారావు, అశ్వినీ, నాగలక్ష్మి, రేవతి, వ్యాసర చనలో విల్లిజాస్పిన్, నాగలక్ష్మి, రేవతి, క్విజ్ పోటీల్లో లక్ష్మణ్, లహరి, నాగదుర్గా జట్టు, పవన్‌కుమార్, మహిత, దీప్తి జట్లకు బహుమతులు అందించారు. ఎలక్షన్ డెప్యూటీ తహసీల్దార్ ఎండీ.ఇబ్రహీం, ప్రిన్సి పాల్ డాక్టరు బి.రఘునాథరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డి.ఉదయప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు ఎస్‌డీవీ.సత్యనారాయణ, అధ్యాపకులు జాల బాబు, నున్న శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యువత ఓటు విలువ తెలుసుకోవాలి

పామర్రు(పమిడిముక్కల): యువత ఓటు విలువ తెలుసుకుని, దానిని సద్వినియోగం చేసుకోవాలని పమిడిముక్కల తహసీల్దార్ డి.రాజ్యలక్ష్మి సూచించారు. పమిడిముక్కల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువతకు ఓటు గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు. హైస్కూల్ హెచ్‌ఎం కేశవ నారాయణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పెదపారుపూడి మండలంలో..

పెదపారుపూడి: మండలంలోని జమిదింటకుర్రు ప్రాథమిక పాఠశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ పుణుకొల్లు శివరామప్రసాద్ సీనియర్ ఓటర్లను సన్మానించారు. అనంతరం ఓటు హక్కు విలువ విద్యార్థులకు వివ రించారు. పెదపారుపూడి జెడ్పీ హైస్కూల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని లకు ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

వృద్ధులకు సత్కారం

ముదినేపల్లి రూరల్ : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని పలు సచివాలయాలు, పాఠశాలల్లో వృద్ధులను సత్కరిం చారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ వృ ద్ధులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటుహక్కు కలిగి ఉం డాలని సూచించారు. వడాలి జెడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు బీఎస్ నాగేశ్వరరావు సీని యర్ ఉపాధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వ హించారు. పెయ్యేరు శివారు రంగాపురం పాఠశా లలో సర్పంచ్ అల్లు సుశీల, ఎంపీటీసీ కోటీ ప్రవీణ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జాస్తి బాబురాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో వృద్ధ ఓటర్లను పూలమాలలు, శాలువాలతో సత్కరించగా ప్రధానోపాధ్యాయుడు బేతాళ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మండవల్లిలో జాతీయ ఓటర్ల దినోత్సవం

మండవల్లి: స్థానిక సర్పంచ్ మెండా ఝాన్సీ ఆధ్వ ర్యంలో ఎంపీపీ స్కూల్–1లో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా పలువురు వృద్ధులను దుశ్శాలువాతో సత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్, వీఆర్వో, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



మోటూరులో ఓటు హక్కుపై ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



పామర్రులో సీనియర్ ఓటర్లను సత్కరిస్తున్న ఏఆర్‌ఓ లక్ష్మీదుర్గ తదితరులు



రంగాపురం పాఠశాలలో వృద్ధులను సత్కరిస్తున్న దృశ్యం



నూతన ఓటర్‌కు గుర్తింపు కార్డు అందజేస్తున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి



తోట్లవల్లూరులో సీనియర్ ఓటర్లను సత్కరిస్తున్న ఎంపీపీ రాజామణి



ఓటు హక్కు ర్యాలీలో పాల్గొన్న తహసీల్దార్ మురళీకృష్ణ



జమిదింటకుర్రులో సీనియర్ ఓటర్‌ను సత్కరిస్తున్న సర్పంచ్ శివరామప్రసాద్



పమిడిముక్కల మండలం హనుమంతపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభం

కైకలూరు (కలిదిండి) : దక్షిణ కాశీగా పేరుగడించిన కలిదిండి పార్వతీ సమేత పాతాళ భోగేశ్వరస్వామి దేవాలయంలో వార్షిక శివరాత్రి మహోత్సవాల నిమిత్తం బుధవారం ఆలయం వద్ద పందిరి రాటను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పాతారు. అనంతరం స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. తహసీల్దార్ తేజోమణి అధ్యక్షతన ఉత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు మాట్లా డుతూ ఫిబ్రవరి 16 నుంచి 20వ తేదీ వరకు శివ రాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కలిదిండి సర్పంచ్ మసిముక్కు మారుతీప్రసన్న, అలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అడవి వెంకట గంగాధరశర్మ, సభ్యులు చెరుకువాడ బలరామరా జు, మండల సర్పంచ్‌లు సంఘ అధ్యక్షుడు గద్దె ఆనంద్, నాయకులు నీలపాల వెంకటేశ్వరరావు, చిట్టూరి బుజ్జి, వడుపు వెంకట రామారావు, పేటేటి వివేకానంద, కొండలు, మంగిన భాస్కర్, లక్ష్మణ రావు, ఫణికుమార్, శ్రీను పాల్గొన్నారు.



పందిరి రాటను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

మినుములో మారుకా మచ్చల పురుగులను నివారించాలి

నిమ్మలూరు(పామర్రు): మినుము సాగులో మారుకా మచ్చల పురుగులను నివారిస్తే మంచి దిగుబడులు సాధించొచ్చని పామర్రు ఏడీఏ బి.స్వర్ణ లత సూచించారు. మండలంలోని నిమ్మలూరు, ఎలకుర్రు గ్రామాల్లో మినుము చేలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆమె బుధవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ.. మినుములో మారుకా మచ్చల పురుగు ఉన్నట్లు గుర్తించామన్నారు. దీని నివారణకు క్లోరిఫైరిఫాస్ 2.5 మిల్లీలీటర్ల లేదా క్వినాల్ఫాస్ రెండు మిల్లీలీ టర్లు, డైక్లోర్‌వాస్ మిల్లీలీటరును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. తుప్పు తెగులు నివారణకు లీటరు నీటికి మూడు గ్రాముల మాంకోజెబ్ లేక మిల్లీలీటరు డైనోకాఫ్ కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయా లన్నారు. రైతులు అందరూ ఈకేవైసీ చేయించాలని కోరారు. మండల వ్యవసాయశాఖ అధికారి బి.నాగ రాణి, నిమ్మలూరు సర్పంచ్ నూకల గోపాలం, గ్రామాల వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ స్వర్ణలత

నాడు-నేడు పనుల పరిశీలన

గుడివాడరూరల్: మండలంలోని మోటూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన బడి నాడు-నేడు పనులు మొదలయ్యాయి. ఈ పాఠశాలలో రూ.48 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం పునాది దశ పనులు జరుగుతున్నాయి. పంచాయతీ రాజ్ ఏఈ పి.రామ్మోహనరావు ఈ పనులను బుధవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు. మోటూరు గ్రామం లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు కేటాయించామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తామ న్నారు. పంచాయతీ రాజ్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



మనబడి నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న ఏఈ రామ్మోహనరావు

మునిసిపల్ కమిషనర్‌కు కర్పూరి ఠాకూర్ పురస్కారం



గుడివాడటౌన్: గుడివాడ ఫ్రెండ్స్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణను స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మందిరంలో బుధవారం కర్పూరి ఠాకూర్ పురస్కారంతో సత్కరించారు. కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణ పరిచయ కార్యక్రమంలో భాగంగా ఈ సత్కారం చేసినట్లు నిర్వా హకులు తెలిపారు. పట్టణానికి చెందిన రోటరీ క్లబ్, వాకర్స్ క్లబ్, భారత్ వికాస్ పరిషత్, ఆర్యవైశ్య సంఘం, రేషన్ డీలర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ సత్కారం చేశామని వివరించారు. వివిధ స్వచ్ఛంధ సంస్థలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపు సామూహిక కుంకుమ పూజలు

గుడివాడటౌన్: స్థానిక కాకర్లవీధి గీతామందిరం రోడ్డులో వేంచేసియున్న శ్రీ వేణు గోపాలస్వామి దేవస్థానంలో ఈ నెల 27వ తేదీన సామూహిక కుంకు మార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ వై.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్, దేవదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సాయంత్రం ఆరు గంటలకు ఈ పూజ జరుగుతుందని పేర్కొన్నారు. పూజలో పాల్గొనే భక్తులకు నిర్వాహకులే పూజా సామగ్రిని ఉచి తంగా అందజేస్తారు.

రేపు వాహనాల వేలం

తోట్లవల్లూరు: ఉయ్యూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీన బహిరంగ వేలం వేస్తున్నట్లు సీఐ ఎంఏ ఖదీర్ బుధవారం తెలిపారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు వేలం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఉయ్యూరు సెబ్ స్టేషన్‌లో జరిగే ఈ వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా రూ.వెయ్యి ధరావతు చెల్లించాలని సూచించారు.

3 నుంచి వేణుగోపాలుడి బ్రహ్మోత్సవాలు



కోడూరు: ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజి ల్లుతున్న హంసలదీవి రుక్మిణీ సత్య భామ సమేత వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి మూడో తేదీన ప్రారంభమవుతాయని ఆలయ ఈఓ సుధాకర్ గురువారం తెలిపారు. మూడో తేదీన ఉదయం స్వామి వారికి విశేష స్నపన, పెండ్లి కుమారుడిగా అలంక రణ, సాయంత్రం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీక్ష స్వీకరణ, అఖండ దీపారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం, అంకురార్పణ, ధ్వజారోహణ కార్య క్రమాలు జరుగుతాయని చెప్పారు. నాలుగో తేదీ ఉదయం బలిహరణ, పంచామృత స్నపన, క్షీరాభిషేకం, రాజ్యలక్ష్మీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన, సాయంత్రం నిత్యహోమం, జగజ్యోతి, రాత్రి స్వామి వారి కల్యాణం ఆరు బయట నిర్వహిస్తామన్నారు. ఐదో ఉదయం హంసలదీవి బీచ్, సాగర సం గమం వద్ద సింధు స్నానాలకు వచ్చే భక్తులతో ప్రత్యేక పూజలు, రాత్రి స్వామి వారి రథోత్సవం, ఆరో తేదీన రాత్రి స్వామి వారి పవళింపు సేవతో ఉత్సవా లను ముగుస్తాయని వివరించారు. ఉత్సవాలను ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ప్రారంభిస్తారని తెలిపారు.

ఉత్తమ బీఎల్‌ఓగా వెంకట్



పెదపారుపూడి: మండలంలోని వెంట్రప్ర గడ వీఆర్వోగా పని చేస్తున్న ఎస్.ఎన్. సి.వెంకట్ ఉత్తమ బీఎల్‌ఓగా ఎంపిక య్యారు. పామర్రు నియోజకవర్గంలో ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానంలో 97 శాతం పూర్తి చేసినందకు ఆయన్ను ఎంపిక చేశారు. పామర్రులో బుధవారం జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం ఈఆర్‌ఓ కనకదుర్గ చేతుల మీదగా వెంకట్ అవార్డు అందుకున్నారు. వెంకట్‌ను తహసీల్దార్ వి.నాగభూషణం, మండల వీఆర్వోల సంఘ అధ్యక్షుడు చాట్ల అజయ్‌కుమార్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది అభినందించారు.